




RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 02 శనివారం సంపుటి : 28 సంచిక : 48


## 6 న యర్రగొండపాలెం కు సిఎం జగన్ రాక

### - హెలిప్యాడ్, బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన ఇంఛార్జి తాటిపర్తి



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: పశ్చిమ ప్రాంత వరప్రదాయని తాగు, సాగు నీరు కోసం వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మించడం తలపెట్టడం జరిగింది. ఈ నెల 6న వెలుగొండ ప్రాజెక్ట్ జాతికి అంకితం చేయడం కోసం యర్రగొండపాలెం నకు ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి వస్తున్న సందర్భంగా హెలిప్యాడ్, బహిరంగ సభ ప్రాంతాలను యర్ర గొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ,అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు , డిఎస్పి బాలసుందర్రావు, స్టేట్ ఇరిగేషన్ డైరెక్టర్ దుగ్గెంపూడి వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రజాప్రతి నిధులు, వైసీపీ నాయకులు పరిశీలించారు.

---

## పేద విద్యార్థులకు అండగా జగనన్న విద్యా దీవెన

### ఎమ్మెల్యే అన్నాకు ఘన స్వాగతం పలికిన షంషీర్ ఆలీబేగ్




అగ్ని న్యూస్,మార్కాపురం: పేద విద్యార్థులు కూడా పెద్ద పెద్ద చదువులు చదవాలన్న సమున్నత లక్ష్యంతో పేద విద్యార్థులకు అండగా జగనన్న విద్యాదీవెన పథకం నిలుస్తుం దని గిద్దలూరు శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాం బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని దరిమడుగు లో గల ఏ1 గ్లోబల్ ఇంజనీ రింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన జగనన్న విద్యా దీవెన నిధుల విడుదల

2లో

## గొర్లగడ్డ లో ఎమ్మెల్యే అన్నా పర్యటన




అగ్ని న్యూస్,మార్కాపురం:పట్టణంలోని గొర్లగడ్డ లో గిద్దలూరు శాసనసభ్యులు,మార్కా పురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు శుక్రవారం పర్యటించారు. ముందుగా వార్డుపర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే అన్నా రాంబా బుకు వార్డు కౌన్సిలర్ దొడ్డ భాగ్యలక్ష్మి, స్థానిక ముస్లిం పెద్దలు, వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. వార్డులో ముస్లిం పెద్దలు,ముఖ్య మైన నాయకులతో ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తన విజ యానికి కృషి చేయాలని కోరారు. వార్డులో ప్రజలందరూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అండగా ఉండాలని ఎమ్మెల్యే అన్నా కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిప ల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ,ఎయంసీ చైర్మన్ షంషీర్ ఆలీబేగ్,డాక్టర్ మఖ్బుల్ బాష, అమీరుల్లాఖాన్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

---

## శ్రీశైలానికి రాత్రిళ్ళు మార్గం సుగమం




అగ్ని న్యూస్, దోర్నాల: శ్రీశైలంలో శుక్రవారం 1వ తేదీ నుంచి 11వ తేదీ వరకు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వ హించనున్నారు. వీటిని వీక్షించేందుకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం నల్లమలలో రాత్రి వేళ వాహనాల రాక పోకలను

2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth
02 శనివారం, మార్చి 2024


## మహిళలపై అత్యాచారాలు అరికట్టాలి

### - మహిళా మోర్చా డిమాండ్



అగ్ని న్యూస్,మార్కాపురం: మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి మహిళా మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు మిరియాల వాసవి ప్రియా ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలు సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. పశ్చిమ బెంగాల్ లో జరుగుతున్న దారుణాలను ఈ సందర్భంగా వారు ఉటంకించారు. మహిళలకు భద్రత కల్పించలేని ప్రభుత్వాలు ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలి అని వాసవి ప్రియ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు,ఏవి సుబ్బారావు, గాయత్రి, మల్లేశ్వరి, సీత, వెంకటమ్మ, రాణి, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అన్నా ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ కమీషనర్



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం మున్సిపల్ కమిషనర్ కె.కిరణ్ కుమార్, గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అన్నా రాంబాబు ని మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం మార్కాపురం జవహర్ నగర్లో అన్నా నివాసంలో కమీషనర్, ఎమ్మెల్యే అన్నా ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు విషయాల పై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, ఎయంసీ చైర్మన్ షంషీర్ ఆలీబేగ్, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

# పేద విద్యార్థులకు అండగా జగనన్న విద్యా దీవెన

కార్యక్రమం లో ఎమ్మెల్యే అన్నా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ ఐటీఐ, పాలిటెక్నీక్, డిగ్రీ, ఇంజనీరింగ్,మెడిసిన్ తదితర కోర్సుల్లో చదివే పేద విద్యార్థుల కాలేజీలకు క్రమం తప్పకుండా జమ చేస్తూన్న జగనన్న కు మనం అండగా ఉండాలన్నారు.ముందుగా ఎమ్మెల్యే అన్నాను ఏ1 గ్లోబల్ ఇంజనీర్ కళాశాల నిర్వహకులు,విద్యార్థులు ఘనంగా సన్మానించి ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో కళాశాల అధినేత, ఎయంసీ చైర్మన్ షంషీర్ ఆలీబేగ్, తర్లుపాడు ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, మార్కాపురం మాజీ జడ్పీటీసీ జవ్వాజి రంగారెడ్డి, బట్టగిరి తిరుపతి రెడ్డి, పియల్పీ యాదవ్, అమీరుల్లాఖాన్,వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశైలానికి రాత్రిళ్ళు మార్గం సుగమం

అనుమతిస్తున్నట్లు అటవీశాఖ క్షేత్రాధికారి తెలిపారు. పెద్దదోర్నాల- శ్రీశైలం నల్లమల రహదారి పులుల అభయారణ్యం పరిధిలో ఉంది.దీంతో రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఇటుగా వాహనాల రాకపోకలను అనుమతించరు.బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని వాహనాల రాకపోకలకు అనుమతిస్తున్నారు.

# స్పీడు పెంచిన వెన్నా హనుమారెడ్డి

### - పంతం నెగ్గించుకున్న బాలినేని



అగ్ని న్యూస్,మార్కాపురం: ముఖ్యమంత్రి దగ్గర అలకలు, బుజ్జగింపులు తదుపరి ప్రకాశం జిల్లాలో తన పట్టును నిరూపించు కుంటున్నాడు ప్రస్తుత ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి. పట్టుపట్టి పట్టాల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా విజయవంతం గా నడిపించి అందరి మన్ననలు పొందారు. తదుపరి మార్కాపురం నియోజకవర్గం వైపు తన రాజకీయ దృష్టిని మళ్లించారు. తన వర్గానికి చెందిన ప్రస్తుత వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి కి కార్పొరేషన్ పదవి ఇప్పించడం లో తన రాజకీయ చతురతను ప్రదర్శించారు. అదే విధంగా తన వర్గానికి చెందిన మార్కాపురం ఇందిరా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి సతీమణి ప్రస్తుత తర్లుపాడు జెడ్పీటీసీ గా ఉన్న వెన్న ఇందిర ను కాబోయే ప్రకాశం జిల్లా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా స్వయంగా ముఖ్యమంత్రి చేతనే నామినేట్ చేయించటం గమనార్హం. వెన్నా హనుమా రెడ్డి అగ్ని తో మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన వారికి పార్టీ ఎల్ల వేళలా గుర్తుంచుకొని తగిన సమయంలో మంచి ఆదరణ ఇస్తుందని, ఇందుకు తానే ఉదాహరణ అని తన కుటుంబానికి మంచి రాజకీయ భవిష్యత్తు కల్పించిన బాలినేనికి ,ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన సదస్సు



### - హాజరైన ఏపిపి బాలు నాయక్

అగ్ని న్యూస్,మార్కాపురం:సెంట్రల్ డిటెక్టివ్ సంస్థ ఆధ్వర్యంలో నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఫిబ్రవరి 26 నుండి మార్చి 1 వ తేది వరకు సెన్సిటైజేషన్ ఆఫ్ న్యూ క్రిమినల్ చట్టాలపై 2023 అవగాహన సదస్సు (శిక్షణ) కార్యక్రమం జరిగింది.ఈ సదస్సుకు ఏపీ, తెలంగాణ, ఒరిస్సా, పాండిచ్చేరి,కేరళ తదితర రాష్ట్రాల నుండి ఐపీఎస్ అధికారులు, డీఎస్పీలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ తో కలిపి మొత్తం 50 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతీయ న్యాయ సమ్మిహిత, భారతీయ సాక్ష్య అధినయం, భారతీయ నాగరికత సురక్ష సమ్మిహిత తదితర నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన ( శిక్షణ) ఇవ్వడం జరిగింది. ఈ సదస్సు లో పాల్గొన్న మార్కాపురం కు చెందిన ఆరవ అదనపు జిల్లా న్యాయస్థానం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపిపి) ఆర్ బాలు నాయక్ కు ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కో ఆర్డినేటర్ రాజ్ కుమార్ ప్రశంస పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆర్. బాలు నాయక్ మాట్లాడుతూ నూతన క్రిమినల్ చట్టాలపై జరిగిన అవగాహన సదస్సు ద్వారా నేర్చుకున్న పాఠాలు భవిష్యత్తులో తనకు ఎంతో ఉపయోగ పడతాయని ఆశిస్తున్నానని అన్నారు.అంతేగాక వివిధ రాష్ట్రాలకు చెందిన ఉన్నత అధికారుల సహచర్యంలో శిక్షణ పొందడం మంచి అనుభూతిని కలిగించిందని ఏపిపి బాలు నాయక్ ఆనందం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ చైర్మన్ ను కలిసిన నూతన కమిషనర్



అగ్ని న్యూస్,మార్కాపురం: మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీ కృష్ణ ను నూతన మున్సిపల్ కమిషనర్ ఈ. కిరణ్ ఆయన ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమములో 11వార్డ్ ఇంఛార్జి ఉత్తం కుమార్,33వార్డ్ ఇంఛార్జి ముత్తారెడ్డి వెంకట రెడ్డిలు పాల్గొన్నారు

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో



## కమిషనర్ కిరణ్ కుమార్ బాధ్యతల స్వీకారం

అగ్ని న్యూస్,మార్కాపురం:మార్కాపురం పురపాలక సంఘం నూతన కమిషనర్గా కిరణ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యం సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## యంపిడిఓ గా బాధ్యతలు చేపట్టిన సుగుణమ్మ





అగ్ని న్యూస్,కొనకనమిట్ల: కొనకనమిట్ల ఎంపీడీఓ గా సుగుణమ్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.వీరుమద్దిపాడు మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డిని, కొనకనమిట్ల ఎంపీపీ మురళీకృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిశారు.విధి నిర్వహణ లో నిజాయితీగా పనిచేస్తా అని, ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజలకుఅందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పట్టణంలో ఇంటింటికి జనసేన



అగ్ని న్యూస్,మార్కాపురం: నియోజకవర్గం నందు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు ఇంటింటికి జనసేన కార్యక్రమం మార్కాపురం పట్టణం నందు పుల్లరామ్ సింగ్ బజార్, శ్రీనివాస థియేటర్ ఏరియా, తర్లుపాడు మండలం సూరేపల్లి గ్రామం, తుమ్మల చెరువు గ్రామం, పొదిలి మండలం కాటూరివారిపాలెం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో పర్యటించి జనసేన, టీడీపి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని అలాగే రానున్న ఎన్నికల్లో జనసేనపార్టీ కార్యాచరణ గురించి మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, పిచ్చయ్య, మట్టం శ్రీను, వెంకటేశ్వర్లు, పిచ్చెమ్మ, యర్రంశెట్టి శేఖర్, బొర్రయ్య మేస్త్రీ, జలుకూరి శ్రీనివాసులు, ఇ.శ్రీను, ఖాజావలి, కాణాల శ్రీనివాసులు, పసుపులేటి నరసింహులు, తిప్పనబోయిన కోటయ్య, వెంకట లక్ష్మమ్మ, గుండెబొమ్ము.శ్రీను, యాదగిరి.శివ, కిషోర్, బాబు, శ్రీకాంత, షేక్.రసూల్, సయ్యద్.ఖాసింవలి, షేక్.ఇబ్రహీం, సయ్యద్.రహంతుల్లా, షేక్.జిలానీ, షేక్.మహమ్మద్, సయ్యద్.జాకీర్, పగడాల ఆదినారాయణ, శిరిగిరి సాయి క్రిష్ణ, శిరిగిరి ఆదిత్య, శివ సింగ్, బొందిలి అనిల్ సింగ్, షఫీ, శిరిగిరి చలపతి, జలుకూరి రమణ, చరణ్ సింగ్, బాలాజీ సింగ్, శివ కోటి సింగ్, వన్నెబోయిన బ్రహ్మం, నందిగాం శ్రీను, సంగటి వెంకటేశ్వర్లు,నందిగాం శివ, గురు,నందిగాం రవి,శ్రీనివాసులు, లక్ష్మణ్,జి నరేంద్ర ఏ వెంకట నారాయణ, దుర్గాప్రసాద్, ఎస్.శ్రీను, ఏ సుబ్బారావు, ఎస్ ప్రసాదు, యం రాముడు, జనసేన వీర మహిళలు పూజా లక్ష్మీ, బొందిలి బాలాబాయి, లక్ష్మీ, లీలా వతి, సరస్వతి, రమణ, ఆది లక్ష్మమ్మ,జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలివేంద్రాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలి

**- నియోజకవర్గ ఇంచార్జి తాటి పర్తి చంద్రశేఖర్**



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: మండువేసవిలో చలివేంద్రాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇంచార్జి తాటి పర్తి చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట మాజీ ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదచారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఉడుములను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. దాతలు ముందుకు వచ్చి ప్రధాన ప్రాంతాలలో వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఒంగోలు మూర్తి రెడ్డి, జెడ్పిటిసి చేదురి విజయభాస్కర్, సర్పంచ్ రామావత్ అరుణబాయి,మండల కన్వీనర్ కొప్పర్తి చిన్న ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల ఫోటోలు లేకుండా ఫ్లెక్సీ ఏర్పాటు

**- కార్యకర్తల గుసగుసలు**




అగ్ని న్యూస్, తర్లుపాడు:తర్లుపాడు గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో రథోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బ్యానర్ లో కనీసం మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి ఫోటో లేదు. అలాగే మార్కాపురం ఇంచార్జి గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఫోటో సైతం కనిపించకపోవటం, మండల నాయకులు, ఫోటోలు కనపడక పోవటం తో వైసిపీ లో వర్గపోరు తారాస్థాయికి చేరిందని ప్రజలు గుసగుస లాడుతున్నారు. వర్గ పోరు ను సరిచేసుకొని కలుపుకుంటూ అన్నా ముందుకు వెళతాడో లేదో వేచి చూడాల్సిందే మరి.



## అధికారంలోకి వచ్చేది మన ప్రభుత్వమే

**- తాటిపర్తి చంద్రశేఖర్**

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: ప్రస్తుతం రాష్ట్రంలో పెత్తందారులకు, పేదలకు మధ్య యుద్ధం జరుగుతుందని వచ్చేది మనమే అని నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని ఆయన స్వగృహంలో బూత్ కమిటీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు పెత్తందారులు వారి అభ్యర్థిత్వాలకై తలమునకలు చేస్తున్నారని కానీ జగనన్న మాత్రం 175 స్థానాలలో ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారన్నారు. కలగూర గంప గా మారిన ప్రతిపక్షాలను నమ్మే స్థితిలో రాష్ట్ర ప్రజలు సంసిద్ధంగా లేరన్నారు. జగనన్న చేపట్టిన ప్రతి సంక్షేమ పథకం మనకు శ్రీరామరక్ష అని ఆయన తెలిపారు. ఆయన చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ఇతర రాష్ట్రాల సైతం ఆదర్శంగా తీసుకుంటున్నాయని ప్రస్తుతం తెలంగాణలో కూడా వాలంటీర్ వ్యవస్థను రూపొందించడానికి ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తున్నారన్నారు.మేనిఫెస్టోలో చెప్పని పథకాలను కూడా అమలు చేసి చరిత్ర సృష్టించిన ఏకైక నాయకుడు జగనన్న మాత్రమే అన్నారు. కులాలు మతాలు పార్టీలకు అతీతంగా ప్రభుత్వం అమలు చేసిన ప్రతి సంక్షేమ పథకం నేరుగా లబ్ధిదారుల చెంతకు చేర్చిన ఘనత మన ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.నియోజకవర్గంలో ఓటర్ల కన్నా కూడా సంక్షేమ పథకాల అమలు అధికంగా ఉందని అది మన ప్రభుత్వ గొప్పతనం అన్నారు. ప్రతి పథకాన్ని సంక్షేమ ఫలాలను వాలంటీర్లు సచివాల ఉద్యోగుల కృషి అభినందనీయం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కురుక్షేత్ర యుద్ధం త్వరలోనే జరగనుందని అర్జునుడు వలె మన నాయకుడు ఒక్కటే పోరాటం చేస్తుంటే మరోవైపు కౌరవుల వలె ప్రతిపక్షాలు ప్రయత్నాలు చేస్తున్నాయని కానీ ఏనాటికైనా ధర్మం మాత్రమే గెలుస్తుంది అన్నారు. నాయకుడనేవాడు పలువురికి ఆదర్శంగా నిలుస్తాడని నాయకుడికి నిర్వచనం చెప్పిన ఏకైక నాయకుడు మన ముఖ్యమంత్రి జగనన్న మాత్రమే అన్నారు.ఆయన చెప్పిన హామీని ప్రతిదీ నెరవేర్చారని రాష్ట్ర ప్రజలు సైతం ఇటువంటి ప్రభుత్వం చిరస్థాయిగా నిలవాలని కోరుకుంటున్నారని తాటిపర్తి అన్నారు. రాష్ట్రంలోని ప్రతి గృహానికి మన సంక్షేమ పథకాలు అమలు జరిగిందని ఇందులో ఎటువంటి అపోహలకు తావు లేదన్నారు. జగనన్న నిత్యం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఇది ప్రతిపక్షాలకు సైతం విదితమే అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఎక్కడ తమ ఉనికిని కోల్పోతామన్న అక్కసుతోనే జగనన్నను ఓడించడానికి తోడేళ్ల గుంపు వలె ప్రతిపక్షాల కుట్రలు చేస్తున్నాయని వారి నమ్మేస్థితిలో రాష్ట్ర ప్రజలు లేదన్నారు. జగనన్న ప్రభుత్వము అమలు చేసిన పథకాలపై ప్రజలు సైతం సంతోషంగా ఉన్నారన్నారు. కానీ ప్రతిపక్షాలు మాత్రం తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే వాటిని తొలగిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు మేలుచేకూర్చే విధంగా పథకాలు అమలు చేయాలని అలాకాక అడ్డగోలు హామీలతో అధికారంచేపట్టడం అనంతరం వాటిని విస్మరించడం గత ప్రభుత్వానికి మాత్రమే దక్కిందని అందుకే వారిని విస్మరించాలన్నారు. కేవలం అధికార దాహంతో అధికారం చేపట్టడానికి పచ్చ పత్రికలను అడ్డుపెట్టుకుని మరోమారు అధికారం కైవసం చేసుకోవడానికి ప్రతిపక్ష హోదా లేని ప్రతిపక్ష పార్టీ కృషి చేస్తుందని వారిని నమ్మే స్థితిలో రాష్ట్ర ప్రజలు లేరన్నారు. భవిష్యత్తులో మనమే అధికారం చేపట్టడం ఖాయమని ఇందులో ఎటువంటి అపోహలకు తావు లేదన్నారు. ప్రతిపక్షాలు పెత్తందారులను పచ్చ పత్రికలు నమ్ముకుంటే జగనన్న మాత్రం కేవలం ప్రజలను మాత్రమే నమ్ముకున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. త్వరలో కురుక్షేత్ర సంగ్రామం జరగనుందని జగనన్నకు తోడుగా నిలుద్దాం ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయిగా ప్రజలకు అందేలా చూద్దాం అని పిలుపునిచ్చారు. అనంతరం బూత్ కమిటీ సభ్యులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు ఒంగోలు మూర్తి రెడ్డి, సర్పంచ్ అరుణబాయి, జడ్పిటిసి చేదురి విజయభాస్కర్, జబీవుల్లా కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సాబీర్ హుస్సేన్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్న దోర్నాలలో బాబు ష్యూరిటీ

**- పాల్గొన్న ఇన్చార్జి ఎరిక్షన్ బాబు**



అగ్ని న్యూస్,దోర్నాల: మండలం లోని చిన్న దోర్నాల, ఎస్సీ పాలెంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో లో భాగంగా టిడిపి అధికారంలోకి వచ్చాక మహాశక్తి పథకం ద్వారా మహిళలకు, ప్రజలకు అందించే పథకాల గురించి కరపత్రాలను పంచి వివరించారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దోర్నాల మండల టీడీపీ-జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్డి సామాజిక వర్గం జగన్ కు అండగా నిలవాలి

**- రెడ్డి సంఘం జాతీయ అద్యక్షుడు కరుణాకర్ రెడ్డి**



అగ్ని న్యూస్, విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న రెడ్డి సామాజిక వర్గం వారంతా వచ్చే ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి కి అండగా నిలవాలని రెడ్డి సంఘం జాతీయ అద్యక్షుడు కరుణాకర్ రెడ్డి కోరారు. శుక్రవారం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో పార్టీలకతీతంగా ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశాడని తెలిపారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి గా చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. రాష్ట్ర ఓసీ యూత్ అధ్యక్షుడు గోవింద రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల పక్షపాతి జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి గా చేయడం కోసం మనమంతా కలిసి పనిచేయాలని కోరారు. సమావేశంలో పలువురు రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.



RK అగ్నిన్యూస్ The Power Of Truth




# బ్రహ్మోత్సవం శ్రీ వేణుగోపాలుని రథోత్సవం



- కిక్కిరిసిన వీధులు
- పులకించిన భక్తులు
- రథోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు








అగ్ని న్యూస్,తర్లుపాడు: శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి సోమవారం సాయంత్రం అశేష భక్తజన సంద్రం నడుమ స్వామి వారి ఉత్సవ మూర్తులు ఒకవైపు రుక్మినమ్మ మరొకవైపు సత్యభామ తో రథం పై కొలువుతీరి విహరించారు. ఉభయ దాతలు, మండల అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేదమంత్రోచ్చరణ నడుమ భాజాభజంత్రీలతో భక్తులు రథంపైకి ఉత్సవమూర్తులను అందజేశారు.అనంతరం ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి, ఆలయ అనువంశిక ధర్మకర్తలు జవ్వాజి విజయభాస్కర రావు పచ్చ జెండా ఊపి రథోత్సవం ను ప్రారంభించారు. యువకులు రథం ను లాగుచుండగా, వేలాది మంది భక్తులు మాడ వీధులకు ఇరువైపులా నిల్చొని రథోత్సవం ను కన్నులారా తిలకించారు. భక్తులతో చుట్టూ పక్కల గ్రామాల రాకతో తర్లుపాడు వీధులన్నీ జనసంద్రంగా మారాయి.గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, అన్నా కృష్ణ చైతన్య, వాసవి సత్రం సముదాయ అధ్యక్షులు దేవకీ వెంకటేశ్వర్లు, శ్రీశైలం వాసవి సత్రం సభ్యులు పోలేపల్లి జనార్దన్, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి లు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తహసీల్దార్ అబ్దుల్ హమీద్ వారి సిబ్బంది,అనువంశిక ధర్మకర్తలు జవ్వాజి విజయభాస్కర రావు,సర్పంచ్ పల్లెపోగు వరాలు, ఎంపీటీసీ వన్నెబోయిన అంకమ్మ, సూరెడ్డి సుబ్బారెడ్డి, కాళంగి శ్రీనివాసులు, దేవిరెడ్డి రమేష్ రెడ్డి, మేకల వెంకట్, ఈర్ల కాశయ్య,దర్బాసుల మీరయ్య, కుందురు శ్రీకాంత్,కొలగట్ల విజయ భాస్కర్ రెడ్డి, వాడేల రమణయ్య, ఈర్ల వెంకటయ్య,ఎక్కంటి రామిరెడ్డి, చేతుల శ్రీనివాసులు,దోగిపర్తి మల్లిఖార్జున, కుందురు చిన్నకాసిరెడ్డి, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికిప్రత్యేక పూజలు అర్చకులు రమణాచార్యులు, ఆగమనాచార్యులు భార్గవాచార్యులు , కారంపూడి సాయి మోహన్ లు శాస్త్రోత్తముగా పూజలు నిర్వహించారు. స్వామి వారిని విశేషా అలంకరణ ను కూనపులి రమణయ్య అలంకరణ చేశారు. సాయంత్రం 6.15 నిమిషాలకు బయలుదేరిన రథం 7.30 గంటల 5 నిమిషాలకు యధా స్థానానికి చేరుకుంది. ఉభయదాతలుగా కీ. శే వాడేల వెంకట సుబ్బయ్య ధర్మపత్ని సుందరమ్మావీరి కుమారులు దాత్తాత్రేయ శ్రీనివాసులు, వెంకట రమణ, కీ. శే వాడేల సుబ్బారామయ్య ధర్మపత్ని సత్యవతి వీరి కుమారులు ప్రకాశరావు, సుబ్బారావు, సుధాకర్, కీ.శే జవ్వాజి లక్ష్మిసుబ్బయ్య శ్రేష్టి ధర్మపత్ని క్రి. శే ఈస్వరమ్మా వీరి కుమారులు జవ్వాజి భాస్కర రావు ధర్మపత్ని శేషకుమారి వీరి కుమారులు జవ్వాజి సాయి కృష్ణ లు వ్యవహారించారు. దర్శి డియస్పి నేతృత్వం లో పొదిలి సిఐ మల్లికార్జున ఆధ్వర్యంలో ఎస్ ఐ వేముల సుధాకర్ పర్యవేక్షణలో నలుగురు ఎస్ఐ లు పొదిలి ఎస్ ఐ జి కోటయ్య, ముండ్లమూరు ఎస్ ఐ నాగరాజు,కె కె మిట్ల ఎస్ ఐ మాధవ రావు 80 మంది సిబ్బంది తో పటిష్ట బందోబస్తూ నిర్వహించారు.రథోత్సవం అనంతరం దర్శి డి యస్ పి,పొదిలి సి ఐ , తర్లుపాడు ఎస్ ఐ ఈఓ ఈదుల చెన్నకేశవ రెడ్డి, ఆనువంశిక ధర్మకర్త జవ్వాజి విజయభాస్కర రావు, స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం శేషవస్త్రాలతో పూలమాలతో సత్కరించారు.తర్లుపాడులో రథోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ లో సీతాలమ్మా ఆలయం వద్ద సీతాలమ్మా యూత్ ఆధ్వర్యంలోలో ఆటో యూనియన్ వారి సహకారం తో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు అనంతరం తర్లుపాడు రెడ్డి యూత్ ఆధ్వర్యంలో టిడిపి, జనసేన పార్టీ ఆధ్వర్యంలో పాటకచేరి నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం లో గోసు వెంకటప్పయ్య, కొలగట్ల భాస్కర్, కొలగట్ల నారాయణ రెడ్డి, నేరెళ్ల సుబ్బారావు,మెట్టు కృష్ణారెడ్డి,ఆటో యూనియన్, శ్రీధర సుమంత్, ఏర్వ మస్తాన్, కొలగట్ల బ్రహ్మ రెడ్డి,పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో భక్తులు పలు ప్రాంతాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.






ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
KITS
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
EAPCET/ECET CODE
KCIT
MBA/ICET CODE
KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
KITS
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
KITS


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL




**అన్నా రాంబాబు**
గిద్దలూరు శాసనసభ్యులు,
మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)